# సమాధానపరచు పరిచర్య

## (The Ministry of Reconciliation)

**లేఖన భాగం**: 2 కొరింథీ. 2:12 -17; 5:11-21.

## ఉపోద్ఘాతం

కొరింథీ పత్రికలను సరిగా చదవడానికి ఈ వరుస పాఠాలలోని 1వ మరియు 2వ భాగాలు చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణకు అంకితం చేయబడ్డాయి. గ్రహీతలతో ఏం జరుగుతుందో మరియు వారి విభజన సమస్యను సరి చేయడానికి పౌలు ఏం చెప్పాడో అర్థం చేసుకోవడమే ఆ రెండు భాగాల గురి. ఆ పత్రికలు ఏం **భావాన్ని** ఇచ్చాయో తెలుసుకునే ప్రయత్నంలో కొరింథీ పత్రికల అధ్యయనానికి అన్వయించబడిన వివరణాత్మక సామీప్యంగా ఇది పిలువబడుతుంది. ఈ వరుసలోని 3, 4 మరియు 5 భాగాలు వ్యాఖ్యాన శాస్త్రానికి అంకితం చేయబడ్డాయి అంటే ఆ పత్రికలు మనకు ఏం భావాన్ని ఇస్తున్నాయో తెలుసుకోవడం. వారి విశ్వాసాన్ని బలపర్చి వారిని **మారుమనస్సు** పొందేలా అతడు ఏం చెప్పాడో దానియందు మనకు ఆసక్తి ఉంది. నేడు సంఘంలో ఉన్న అదే విధమైన సమస్యలను మనం పరిష్కరించ గలగటానికి ఉన్న సూత్రాలు ఇవే. 2వ కొరింథీ పత్రికలోని మొదటి ఏడు అధ్యాయాలను చివరి దశకు తీసుకొచ్చిన ఒక సూత్రం ఇలా ఉంది, "దైవ చిత్తాను సారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును; ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోక సంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును" (2 కొరింథీ. 7:10).

సంతోషంగా, అకయలోని కొంత మంది సంఘసభ్యులు తమ్మును తాము "దైవ చిత్తానుసారమైన దుఃఖంతో కూడుకున్న మారుమనస్సుకు" తగ్గించుకున్నారు. వారు అపొస్తలుడైన పౌలు యేసుక్రీస్తుచేత వారి కొరకు "పంపబడినవాని"గా అంగీకరించారు. ఒక సువార్తికుడు తాను తెలియజేసే వర్తమానానికి సరిపడ అతని/ఆమె గుణం ఎలా వుండాలో మనం గత రెండు పాఠాలలో అర్థం చేసుకున్నాం. పౌలు తాను "అవును, అవును" మరియు "కాదు, కాదు" అనే క్రైస్తవుడు కాదని తన మనస్సాక్షి సాక్ష్యమిచ్చినట్లు చెప్పాడు (2 కొరింథీ. 1:12-24). అతని పరిచర్య మరుగు లేకుండా లేదా స్వార్థపూరితం కానిదిగా ఉంది. అతని ప్రవర్తన స్పష్టంగా నీతివంతమైనదిగాను మరియు నైతికంగా పవిత్రమైనదిగాను ఉంది. సువార్త స్వభావాన్ని బట్టి యేసు క్రీస్తు సువార్తను తెలియజేసే వ్యక్తిలోని గుణం ప్రాముఖ్యమైనది:

> *మా చేత, అనగా నా చేతను సిల్వాను చేతను తిమోతి చేతను, మీలో ప్రకటింపబడిన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు అవునని చెప్పి కాదనువాడై యుండలేదు గాని ఆయన అవుననువాడై యున్నాడు. దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనుక మన **ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములైయున్న**వి. మీతో కూడా క్రీస్తునందు నిలిచి యుండు నట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించి యున్నాడు.*
> *2 కొరింథీ. 1:19-22.*

"ఆమేన్" అంటే అది సత్యము; కాబట్టి, అది నమ్మదగినది, గనుక నమ్మకస్థులైన క్రైస్తవులుగా ఉండే మనం "అలా జరుగును గాక" అని చెప్పగలం, ఎందుకంటే మనం చెప్పిన దానిని చేస్తాం. దేవుని మహిమ నిమిత్తమై ఒకవేళ సువార్త సంఘానికి గాని లోకానికి గాని తెలియజేయబడితే దేవుని వాక్యాన్ని ప్రకటించి బోధించే క్రైస్తవులు తప్పక నమ్మతగినవారైయుండాలి. పౌలు తన ప్రయాణ సంబంధమైన ప్రణాళికను మార్చుకున్నాడు గనుక అతని గుణం కొంత మంది చేత ప్రశ్నించబడింది. లోక జ్ఞానాన్ని బట్టి ఇది స్వల్ప ప్రాముఖ్యత గలదిగా ఉండవచ్చు, కాని క్రైస్తవులకు అలా ఉండదు. దేవుని వాగ్దానాలు మరియు పరిశుద్ధాత్మ భాగమైయున్న పరిస్థితులలో ఏదీ స్వల్ప ప్రాముఖ్యత గలదిగా ఉండదు. ఈ అంత్య దినాలలో క్రైస్తవులందరూ "శ్రమ మరియు ఆదరణ" అనే కార్యక్రమంలో చేర్చబడ్డారని మనం 5వ భాగంలోని 1వ పాఠాన్ని బట్టి అర్థం చేసుకున్నాం (2 కొరింథీ. 1:7).

అపొస్తలులకు యేసు ఇచ్చిన ఆజ్ఞ విశ్వాసులందరికీ వర్తిస్తుంది; "నేను మీకు (అపొస్తలులు) ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి (సంఘము) బోధించుడి." మత్తయి 28:20. పౌలు అన్నాడు, "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" (1 కొరింథీ. 11:1). అలాగే, "మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (1 కొరింథీ. 15:58). సంఘమంతా దేవుని రాజ్యాన్ని పొందింది; ప్రతిఫలంగా, మనం దేవుడు ఆశిస్తున్న ఫలంగా ఉండాలని కోరబడుచున్నాము. దేవుని పిల్లలుగా అభివృద్ధి చెందకుండా ఉన్న ప్రతి ఒక్కరి కోసం క్రైస్తవుల జీవితాలలోని ఆత్మీయ ఫలం అనేది "ఉప్పు మరియు వెలుగు"గా ఉంటుందని యేసుకు ఉన్న ఆశ (మత్తయి 5:13-15; 21:43). మన నిరీక్షణను పంచుకోవటానికి మనం భయపడకూడదని పేతురు మనల్ని ప్రోత్సహించాడు (1 పేతురు 3:13-16).

2వ కొరింథీ పత్రికలోని మొదటి ఏడు అధ్యాయాలలోని విశాల వాక్య భాగంలో మనం "సమాధానపరచు పరిచర్య"ను గురించి వెలిగించబడ్డాము. దీనిని ఈ పాఠానికి పేరుగా ఎంచుకోవడం జరిగింది. ఈ పాఠం కొరకు ఖచ్చితమైన వాక్య భాగం నాటకములో ఉంచబడింది. పౌలు చేస్తానని చెప్పింది అతడు చేయకపోయినా సరే తాను సరైనదే చేసినట్లు తన మనస్సాక్షి

సాక్ష్యమిస్తుంది అని చెప్పడంతో ఆ నాటకం వృద్ధి చెందింది. 2వ భాగం, ఐదవ పాఠాన్ని మరలా చూడండి. యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ యొక్క అధ్యయనానికి అది సందర్భమై వుంది.

పౌలును యేసు యొక్క అపొస్తలునిగా సంఘాలు స్వీకరిస్తున్నాయనే శుభవార్తను తీతు తీసుకొచ్చినప్పటికినీ, విభజనకు కారణమయ్యే ఇతర సమస్యలు ఇంకా బలంగా ఉనికిలో ఉన్నాయి (2 కొరింథీ. 7:5-7). 2వ కొరింథీ పత్రిక, 3-6 అధ్యాయాలలో మనం పొందిన గొప్ప సందేశం ఏమిటంటే, ఈ ఇతర సమస్యలు కొన్నిటిని పరిష్కరించడానికి ఉద్దేశించిబడిందే. క్రీస్తు రాయబరులంగా మనం బోధించి ప్రకటించే సువార్తలో అవి కూడా ఒక భాగమే.

## పాఠం

"పాపంలో మరణించిన " ప్రజల యొద్దకు సువార్తను తీసుకుని వెళ్లాలని క్రీస్తు ప్రేమ నమ్మకస్థులైన క్రైస్తవులను బలవంతం చేస్తుంది (2 కొరింథీ. 5:14). "ఆదామునందు" ఉన్న ఒక పరిపక్వతగల వ్యక్తి చేసిన పాపం, వారికి "మరణపుముల్లు" అయింది "మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా" క్రైస్తవులు భౌతిక మరియు ఆత్మీయ మరణముపై విజయాన్ని పొందుతారు (1 కొరింథీ. 15:55, 56). నమ్మకస్థులైన క్రైస్తవులకు యేసు శ్రమ మన తండ్రి కనికరాన్ని మరియు ఆదరణను అనుగ్రహిస్తుంది గనుక మనం ఇతరుల కోసం శ్రమపడగలం మరియు ఇతరులను ఆదరించగలం (2 కొరింథీ. 1:3-7). సువార్తీకరణ అనేది సభ్యులు ప్రేమను అభివృద్ధిపరచుకునేలా క్రీస్తు శరీరంలో సాధకాన్ని అభివృద్ధి చేసుకునే నిత్యజీవంగా ఉంది. క్రైస్తవులు సంఘంగా కూడుకొని ఆనందించి ఆరాధిస్తారు; అయినా సరే, క్రైస్తవులకున్న పరిచర్య ఏమిటంటే, మన ప్రభువైన యేసుక్రీస్తు నాయకత్వం క్రింద "నశించిన దానిని వెదకి రక్షించటమే" (లూకా 19:10).

సంఘసభ్యుల్ని పౌలు "దేవుని జతపనివారు" అని సూచిస్తున్నాడు (2 కొరింథీ. 6:1). "జీవించువారిక మీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతి పొందెననియు నిశ్చయించుకొనుచున్నాము" (2 కొరింథీ. 5:15)లో అతడు ఇలా చెప్పిన తర్వాత దేవుని జతపనివారనే విన్నపాన్ని చేసాడు. క్రైస్తవులు యేసుక్రీస్తు యొక్క పరిచర్య బృందంలో ఉన్నారు.

> *మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనపర చుచు ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము. రక్షింపబడువారి పట్లను నశించువారిపట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయైయున్నాము. నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము.*
> *2 కొరింథీ. 2:14-16.*

సంఘం యొక్క సువార్తీకరణ పని మరియు పరిచర్య పని తరచుగా ఒక సువార్త కూడిక సందర్భంలో గాని ఒక సువార్తికుడు వేరే ప్రాంతం వెళ్లటం కోసం చందా పోగు చేసే సందర్భంలో గాని తలంచబడ్డాయి. పైనున్న లేఖనంలో పౌలు ఒక వ్యత్యాసమైన చిత్రాన్ని చిత్రిస్తున్నాడు. మన రాజు యొక్క దృష్టిలో నుండి ఈ పదజాలాలను చూస్తే, మానవాళి ప్రాణాలపై పోరాడుతున్న సాతానుతో యుద్ధం చేస్తూ వాడిని వ్యతిరేకిస్తూ మొదటి వరుసలో ఉన్న మనల్ని ఆయన "విజయోత్సవముతో" ఊరేగిస్తున్నాడు. అలాగే దైవత్వం సంఘానికి కాపాడుకునే ఒక వరుసను ఇవ్వడం జరుగుతుంది. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి... " (2 కొరింథీ. 10:5, 6) అని పౌలు చెప్పాడు. ఈ మాటలో పౌలు తన పరిచర్యను సూచిస్తున్నాడు, కాని ఆ తర్వాత అతడు అన్నాడు, "మీరు సంపూర్ణ విధేయతను కనుపరచిప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయ సిద్ధపడియున్నాము" (2 కొరింథీ. 10:6). ఇది సంఘ క్రమశిక్షణను సూచిస్తుంది. ఇక్కడ విషయం ఏమిటంటే దేవుని చిత్తం, ఒక భావంలో ఇది ఆయన రాజ్యానికి పర్యాయ పదం, సంఘసభ్యుల ఆత్మీయ ఎదుగుదల అనుమతించనంత వరకూ అది జరగదు (మత్తయి 6:10; లూకా 17:20, 21).

కొరింథీయులకు సువార్తను తీసుకెళ్లడాన్ని గూర్చిన అతిశయం గురించి పౌలు మాట్లాడాడు, కాని అతడు అన్నాడు, "మీ విశ్వాసము అభివృద్ధియైన కొలది మాకనుగ్రహింపబడిన మేరలకు లోపలనే సువార్త మరి విశేషముగా వ్యాపింపజేయుచు, మీ ఆవలి ప్రదేశములలో కూడా సువార్త ప్రకటించునట్లుగా ..." (2 కొరింథీ. 10:14-16). సువార్తీకరణ అనేది మన రాజైన యేసుతో పాటు చేయాల్సిన బృంద ప్రయత్నం, కాని దేవునికి శత్రువులుగా మారిన వారిన రక్షించడానికి ఆయన తన సువార్తీకరణ కార్యక్రమాన్ని ముందుకు నడిపించక ముందే క్రైస్తవులుగా మన హృదయాలలో ప్రేమ (అగాపే)ను కలిగియుండాలి (మత్తయి 5:43-48). మనం ఊరేగింపులో మొదటి వరుసై ఉండాలి. ప్రతి ఒక్కరూ స్టేజి మీద మాట్లాడే ప్రసంగీకులు కాకపోవచ్చు కాని మనమంతా "ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనపరచుచు ఆయనయందు ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగింపబడుచున్న వారము." దేవుని కృపా కనికరాలను బట్టి మరియు ఆదరణను బట్టి, క్రైస్తవులైన మనం "దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందుము" (2 కొరింథీ. 7:1).

ఈ విధానంలో మనం "రక్షింపబడువారిపట్లను నశించువారి పట్లను దేవునికి క్రీస్తు సువాసనయైయున్నాము. నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము" (2 కొరింథీ. 2:15, 16). ఈ విషయంలో మనమంతా

సమానం, ఎందుకంటే మనం "అవును" అనే సువార్తను "అవును" అనే గుణం నుండి బోధిస్తున్నాం. అన్ని రకాల ఆచార వ్యవహారాలు ప్రజల హృదయాలకు ముసుగులు వేస్తాయి, "వారి హృదయము ప్రభువువైపునకు ఎప్పుడు తిరుగునో అప్పుడు ముసుకు తీసివేయబడును. ప్రభువే ఆత్మ. ప్రభువు యొక్క ఆత్మ యెక్కడనుండునో అక్కడ స్వాతంత్ర్యము నుండును. మనమం దరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ. 3:16-18).

క్రైస్తవులు "క్రొత్త నిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులగుటకు సామర్థ్యము కలిగించాడు. అక్షరం చంపును గాని ఆత్మ జీవింప జేయును" (2 కొరింథీ. 3:6). సామర్థ్యముగలవారం అంటే మనం దేవుని వాక్యాన్ని అభ్యసించే విద్యార్థులం మరియు క్రీస్తుకు శిష్యులము (2 కొరింథీ. 3:5). ఒక క్రైస్తవునిగా మనలో బైబిలు సామర్థ్యతను మరియు దేవుని యొద్ద నుండి వచ్చే జ్ఞానాన్ని కలిగియుంటాము. మనం సమాధానకర్తలము అవుతాము. "నీతి ఫలము సమాధానము చేయు వారికి సమాధానమందు విత్తబడును" (యాకోబు 3:18). ఫలితం, "వారి మనస్సులో నా(తన) ధర్మవిధులను ఉంచెదను (దేవుడు) వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును" (హెబ్రీ. 8:10). ఈ సువార్తను పొందేవారు, "రాతి పలక మీద గాని సిరాతో గాని వ్రాయబడక, మొత్తని హృదయములు అను పలకల మీద జీవముగల దేవుని ఆత్మతో, మా పరిచర్యమూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తెటపరచబడుచున్నారు" (2 కొరింథీ. 3:3).

> *కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణింపబడినవారమై అధైర్యపడము. అయితే కుయుక్తిగా నడుచుకొనకయు, దేవుని వాక్యమును, వంచనగా బోధింపకయు, సత్యమును ప్రత్యక్షపరచుట వలన ప్రతి మనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే దేవుని సముఖమందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్య కార్యములను విసర్జించియున్నాము.* 2 కొరింథీ. 4:1, 2.

మనం లాభం కోసం సువార్తను కలిపి చెరపటం లేదు (2 కొరింథీ. 2:17). మొదటి శతాబ్దంలో అనేక మంది లాభం కోసం సువార్తను కలిపి చెరిపేవారుగా ఉన్నారు మరియు ఇప్పుడు కూడా చాలా మంది మత వ్యాపారంలో వున్నారు. కొరింథీ సంఘసభ్యులు విడిపోవడానికి "మనుష్యుల చుట్టూ తిరగడం" మరియు "ఉపదేశ కుని మిధ్య" బాధ్యతగలదై ఉంటుంది (1 కొరింథీ. 1:10). అది నేడు సాతాను కోసం, వాడి ఉపదేశకుల కోసం పని చేయడం ఇంకా కొనసాగుతూనే వుంది (2 కొరింథీ. 11:13-15; 2 తిమోతి 4:1-5; 2 పేతురు 2:1-3). హెబ్రీ. 6:1-3 మరియు 2 తిమోతి 3:1-5లో ఏదైతే ఖడించబడినదో అదే మరెక్కువగా బోధ అని పిలువ బడుతుంది.

జీవితంలో సాధారణంగా కావాల్సిన వాటి ప్రకారం వారు బ్రతకడం కోసం పని చేయకూడదని కొంత మంది ప్రజలు తేలికగా నిర్ణయించుకుంటారు (1 కొరింథీ. 9:6; 1 థెస్స. 4:11, 12; 2 థెస్స. 3:7-15). చేతిలో సర్టిఫికెట్ పొందాలనే గురితో వారు బైబిలు పాఠశాలకు గాని, కళాశాలకు గాని లేదా విశ్వవిద్యాలయానికి గాని వెళ్లాలని నిర్ణయించుకొంటారు. "నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయకూడదు" (ద్వితీ. 25:4). అనే ఈ వాక్యము ఆధారంగా వారు తమ్మును తాము ఒక సంఘానికి తెలియపర్చుకుంటారు. 4వ భాగం, మూడవ పాఠాన్ని చూడండి. సంఘాలు వారికి జీతాన్ని నిర్ణయిస్తాయి గనుక వారు బ్రతకడం కోసం పని చేయాల్సిన అవసరం లేదు. ఎంత "నూర్చెడి" వారుగా ఉన్నారో అనే దాని కంటే వారి సర్టిఫికేట్ ఆధారంగా వారు ఉద్యోగాన్ని పొందుతారు. మోషే చెప్పిన "యెద్దు" ప్రకారంగా "బ్రతకడం కోసం పని చేయకూడదు" అనే అర్హత లేని ప్రజలకు కొరింథీ సంఘం సహాయపడుతూ వుండివుండవచ్చు (1 కొరింథీ. 9:12; 2 కొరింథీ. 11:18-21). దేవుని సంఘంలో ఒక సభ్యునిగా పని చేయడానికి ఒక ఉపదేశకునిగా గాని ఒక బోధకునిగా గాని లేదా ఇతర అవకాశాలను గాని మనం ఎన్నుకుని క్రీస్తు శరీరంలో పని చేయాలని కోరుతున్న క్రైస్తవులందరికీ పౌలు ఒక మాదిరిని ఉంచాడు (1 కొరింథీ. 12:27-31; రోమా 12:4-8).

> *కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించు చున్నాము. మేము దేవునికి ప్రత్యక్షపరచబడినవారము; మీ మనస్సాక్షులకు కూడ ప్రత్యక్షపరచబడియున్నామని నమ్ముచున్నాను. మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుట లేదు గాని, హృదయమునందు అతిశయపడువారికి ప్రత్యుత్తర మిచ్చుటకు మీకు ఆధారము కలుగవలెనని మా విషయమై మీకు అతిశయ కారణము కలిగించుచున్నాము.* 2 కొరింథీ. 5:11, 12.

అతడు ఇంకా అలా కొనసాగించాడు, "కావున ఇక మీదట మేము శరీర రీతిగా ఎవనినైనను ఎరుగము" (2 కొరింథీ. 5:16). ఈ పాఠం కొరకైన రెండవ వాక్య భాగం - 2 కొరింథీ. 5:11-21 దయచేసి చదవండి. ఈ పాఠం వ్రాయబడిన సమయానికి భూగ్రహం మీద ఏడు వందల కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. రేపటి దినాన ఇంకా వేల మంది తమ తల్లి గర్భాల నుండి బయటికొస్తారు. ఈ ప్రజలలోని ప్రతి ఒక్కరి ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చెను మరియు మన అంతరంగ పురుషుని విషయంలో అది దేవుని స్వభావంలో సృష్టించబడింది (2 కొరింథీ. 4:16-18). దేవుడు మానవులను భూమి మీద తనకు కుమారులుగాను, కుమార్తెలుగాను ఉండేలా సృష్టించాడు కాబట్టి ఆయన మనకు ఎన్నుకునే అవకాశమును ఇచ్చాడు (2 కొరింథీ. 6:16-18; ఆది. 2:7-9, 15-17). ఆదాము, హవ్వలు నిబంధనను అతిక్రమించారు. వారు మంచి చెడ్డల తెలివిని పొందారు కాబట్టి మానవాళి అందరి మీదకు పాపమరణములు వచ్చాయి (ఆది. 3:22; రోమా 5:12). మానవులందరి ఆత్మలు ఆదాము వంటి శరీరంలో అమర్చబడ్డాయి. మనం ఆదాము

వంటి శరీరంలో వుండగా ప్రతీ సారి మంచిని ఎన్నుకోలేము గనుక దేవుడు తనకు తానే తన సృష్టంతటినీ నాశనానికి మరియు శ్రమకు అప్పగించాడు (రోమా 8:18-25).

అయినా సరే, మన ప్రస్తుత "స్వభావం"గా మారిన మన ఆత్మలు యేసుక్రీస్తు ఆయనతో సమాధానపరచబడాలని ఆయన కోరుతున్నాడు. ఇది మనకు ఏం సూచిస్తుందంటే ఒకప్పుడు మనం దేవునితో ఉన్నాం, కాని పాపం వలన వేరు చేయబడ్డాము -ఆత్మీయ మరణం అనే దానికి ఇదొక అర్థం. పిల్లలు తమ ఆత్మలలో దేవునితో ఉన్నారు (లూకా 18:15-17). దేవుని సమాధానపరచు కార్యక్రమం ఈ అంత్యదినాల్లో క్రీస్తునందు మాత్రమే సంపూర్తిగా పని చేయడం జరిగింది. కొరతగా ఉన్న భాగం ఏమిటంటే: "ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసం పాపముగా చేసెను" (2 కొరింథీ. 5:21). రోమా 5:15-21 చూడండి. యేసు ఈ లోకంలోని ఆదాము వంటి శరీరంలోనే వచ్చాడు (లూకా 3:38). ఆదామువలె ఆయన కూడా మంచి చెడ్డల తెలివిని కలిగియున్నాడు, కాని ఆయన నిబంధనను ఏ మాత్రమూ అతిక్రమించలేదు. ఆయన దేవుని నీతిని కనుపరిచాడు (రోమా 1:16, 17). "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీ. 5:17).

దేవుని ప్రేమ మరియు జ్ఞానాన్ని బట్టి పాపులు తిరిగి జన్మించగలరు (1 కొరింథీ. 1:30; 6:11). మనకు సమాధానాన్ని ఇచ్చే దేవుని కృప ఇది (రోమా 5:1). ఇది మనకు పరలోకానికి ప్రవేశాన్ని ఇవ్వదు. ఇది కార్యక్రమం కాదు; సృష్టిలోని దేవుని ఉద్దేశం ప్రతి వ్యక్తి ఆయనతో సమాధానపడేలా చేసే కృప ఇది. క్రైస్తవులు దేవుని నీతికి దాసులవుతారు మరియు దానికి లాభం పరిశుద్ధత, ఫలితం నిత్య జీవము (రోమా 6:22). పాపం నుండి రక్షణ అనేది అవసరం ఎందుకంటే క్రైస్తవుడు నవీన స్వభావంతో నూతన సృష్టిగా మారగలడు (గలతీ. 6:15). సమాధానపరచబడటం అంటే దేవునితో గల సంబంధ మార్పు. ఆదామునందలి పరిపక్వతగల ప్రజలు పాపులు మరియు పాపులు తమ పాపానికి దాసులు (రోమా 6:20). ఇది ఆత్మ జీవానికి ఉన్న పరిస్థితి, ఇదే మరణం అని పిలువబడుతుంది (యోహాను 5:24; రోమా 5:21). ఇదే వ్యక్తి దేవునితో సమాధానపరచబడినప్పుడు, పూర్తి హక్కులతో దేవుని కుమారుడు, కుమార్తె అను స్థితి కలిగియుంటాడు (2 కొరింథీ. 6:18; గలతీ. 4:3-7). దేవుడు మనల్ని సృష్టించక ముందు ఆయన తన మనస్సులో కలిగియుంది ఇదే మరియు ఇది క్రీస్తునందు జరుగుతుంది.

దేవునితో సమాధానపరచబడిన మనం, ఇంకా తమ పాపాలకు దాసులైయున్న, వందల కోట్ల మందిని సమాధానపరచటానికి క్రీస్తు రాయబారుల వరుసలో చేరతాం. "ఆత్మ ఖడ్గం"గా మారే దేవుని వాక్యమే సువార్తీకరణకు మనం ఎదిరించటానికి ఉపయోగించే రక్షణ సాధనం (ఎఫెసీ. 6:17). ఎఫెసీ. 6:10-18లో తెలియజేయబడిన ఆత్మీయ కవచంలో మిగిలియున్నవన్నీ మనం కాపాడుకోవడానికి వాడే రక్షణ సాధనాలు. క్రైస్తవులు సత్యసువార్తకు "అవునని" (ఆమేన్) చెప్తారు. లోక ప్రజల కొరకు ఆయన రాయబారులుగా మనం దేవునికి మహిమను చెల్లిస్తాం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. "దైవ చిత్తానుసారమైన దుఃఖానికి" మరియు "లోకానుసారమైన దుఃఖానికి" వచ్చే ఫలితంలోని తేడా ఏమిటి?
2. దేవుని వాక్యాన్ని బోధించి ప్రకటించటానికి ఎందుకని మంచి గుణం ప్రాముఖ్యం?
3. "ఆమేన్" అంటే అర్థం ఏమిటి?
4. మనం మేల్కొనియున్న గంటలన్నిటిలో ప్రతీ నమ్మకస్థుడైన క్రైస్తవుడు ఒక సువార్తికుడు అని ఏ భావంలో చెప్పబడింది?
5. సంఘ ఆత్మీయ ఎదుగుదల కొరత అనేది క్రమశిక్షణకు మరియు సువార్తీకరణకు ఎలా అడ్డుపడుతుంది?
6. 2 కొరింథీ. 2:15, 16 వివరించండి.
7. క్రైస్తవ గుణం గలిగి సామర్థ్యమున్న బోధకుని లేదా ఉపదేశకుని ఫలితం ఏమిటి?
8. 2 కొరింథీ. 2:17లో పౌలు ప్రతికూలంగా మారాడా?
9. "నూర్చెడి యెద్దు మూతికి చిక్కము పెట్టవద్దు" అనే సూత్రం సంఘములో బోధించి ప్రకటించు వారికి సహాయం చేయుటకు నిర్ణయం తీసుకొనుటలో ఎలా వాడబడింది?
10. ఒక క్రైస్తవ బోధకుని మరియు ఉపదేశకుని పనితనాన్ని సరైన మాదిరికరంగా అపొస్తలుడైన పౌలు ఎలా నిర్వహించాడు?
11. 2 కొరింథీ 5:18లో వాడబడిన పదంగా సమాధానపరచబడటం అనే మాటను నిర్వచించండి.
12. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో ఉన్న అంత్యదినాలు ప్రారంభం కాక మునుపు సమాధానపరచు పరిచర్య జరిగించబడాలంటే ఏం చేయాల్సి వచ్చెను?